# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 477 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.30.09.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు తెలంగాణలోని భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ప్రస్తుతం 85 కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను స్థాపించాయని, భవిష్యత్తులో మిగతా కంపెనీలన్నీ ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునేలా భారత్ ఫ్యూచర్ సిటీని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఎఫ్ సి డి ఏ, భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రాధికార సంస్థ భవనంతో పాటు కొంగరకలాన్ నుంచి ఆమనగల్ వరకు ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ -1 నిర్మాణానికి కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఫ్యూచర్ సిటీ నమూనా చిత్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. “సింగరేణి సంస్థ కార్పొరేట్ గ్లోబల్ కార్యాలయం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాలు కేటాయిస్తున్నాం. 2026 డిసెంబర్ నాటికి సింగరేణి కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలి.

ఈరోజు శంకుస్థాపన చేసిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. దీని సమీపంలోనే నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కూడా డిసెంబర్ లో ప్రారంభించుకుంటాం. అప్పుడు నెలకు మూడుసార్లు తాను ఇక్కడికి వస్తా. భవిష్యత్తు కార్యక్రమాలన్నీ ఇక్కడి నుంచే తీసుకుందాం.

గతంలో కులీకుతుబ్ షాహీలు, నిజాం నవాబులు, గత పాలకులు ప్రణాళికా బద్ధంగా నగర అభివృద్ధికి పునాదులు వేసినట్టుగానే భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టాం. భారత దేశమే కాకుండా ప్రపంచం గర్వించే ఒక గొప్ప సిటీని నిర్మిస్తాం.

గడిచిన 70 ఏళ్లుగా న్యూయార్క్, సింగపూర్, టోక్యో, దుబాయ్ నగరాలను చూసొచ్చామని.. అలా ఇంకెంత కాలం చెప్పుకుంటాం. న్యూయార్క్ లో ఉన్న వారు



సైతం ఫ్యూచర్ సిటీ చూసొచ్చామని చెప్పుకునే తీరుగా దీన్ని తీర్చిదిద్దుతాం.

ఎగుమతి, దిగుమతి వ్యాపార కార్యకలాపాల కోసం పోర్టుతో అనుసంధానం చేయడానికి ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం వరకు 12 వరుసల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే రాబోతోంది. అలాగే ఇక్కడి నుంచి వయా అమరావతి – చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది.

ఇక్కడి నుంచి శ్రీశైలం వరకు వంద మీటర్ల వెడల్పుతో రోడ్డు వేసుకుంటున్నాం. దాంతో పాటు బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం.

ఫ్యూచర్ సిటీకి సంబంధించి ఈ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక క్రమంలో భూములు కోల్పోతున్న కొంతమందికి నష్టం, కష్టం వచ్చి ఉండొచ్చు. ప్రభుత్వం అర్థం చేసుకుని ఆదుకుంటుంది. తగిన పరిహారం ఇవ్వడమే కాకుండా ఫ్యూచర్ సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకుందాం.

నేనెవరికీ అన్యాయం చేయను. న్యాయంగా పరిష్కరించుకుని ముందుకు వెళదాం. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని చెప్పాం. ఇందిరమ్మ ఇండ్లు, ఏటీసీ, ఆసుపత్రి ఇవ్వాలని ఇప్పటికే సూచన చేశా. ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుంది” అని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలంభట్టి విక్రమార్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

# స్వర్గీయ నల్లెల కుమారస్వామి 64వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద కేకు కట్ చేసి నివాళులర్పించిన రాష్ట్రమంత్రి సీతక్క






**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

సోమవారం రోజు ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి కేకు కట్ చేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగకల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామనాయకులుకార్యకర్తలు తదితరులు ఉన్నారు














## గ్రూప్-1లో 303వ ర్యాంక్ సాధించిన సబితా నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ ఘన సన్మానం



నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 29 పట్టుదలతో చదివి గ్రూప్-1 పరీక్షల్లో 303వ ర్యాంక్ సాధించి, త్వరలో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించబోతున్న నాగారం మున్సిపాలిటీ 13వ వార్డు ఆఫీసర్ ధరావత్ సబితా నాయక్ను నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా సన్మానించింది.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా సబితా నాయక్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. నాగార్జున నగర్ కాలనీలోని నిరుపేద కుటుంబంలో జన్మించిన సబితా నాయక్, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఉన్నత స్థానాన్ని సాధించడం స్థానికులకు గర్వకారణమని పలువురు ప్రశంసించారు. ఆమె ధరావత్ హరి నాయక్ మూడో సంతానం. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "కేటీఆర్ నిజాలు తెలుసుకుని మాట్లాడాలి. లేనిపోని అబాండాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన చేస్తే సహించేది లేదు" అని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆర్డి దశరథ్ నాయక్, పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. నర్సింగ్ రావు, బద్దం ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ నదికి పోటెత్తిన వరద కృష్ణ మండలం నడిపరివాహక ప్రాంతంలో నీట మునిగిన పంటలు ఇండ్లు.

### పరిశీలించిన.మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణ జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలో కృష్ణ నది పరివాహక ప్రాంతంలో ఎగువన ఉన్న మహారాష్ట్ర కర్ణాటకలో అతిగా కురిసిన వర్షాలకు ఇక్కడ దిగువన ఉన్న మన కృష్ణ మండలం లో గల వసవినగర్ నీట మునిగింది

మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ

ఇక్కడ ఉన్న నది పరీవాహక ప్రాంతం లో గల పంటలు నీట మునిగాయి కావున ప్రభుత్వం వెంటనే తక్షణ సహాయం అందించి పంట నష్ట పరిహారం ఇప్పించగలరని కోరుతున్నాం మరియు అదేవిధంగా ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు,,ప్రభుత్వ అధికారులు వారికి తక్షణ అవాసం ఏర్పాటు చేసి ఇక్కడ ఉన్నవారిని కాలి చేయించి వాళ్లకు తగిన ఏర్పాటు చేసేలా ప్రభుత్వం సహకరించాలని మక్తల్ జనసేన తరపున కోరుతున్నాం ఈ కార్యక్రమం లో మక్తల్ జనసేన నాయకులు గౌడి బాల్రెడ్డి భీమేష్ ఉమేష్శివమల్లేష్ భాస్కర్ కలీల్ బన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## జోరున వర్షంలోనూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు

### భారీ ఎత్తున తరలివచ్చిన మహిళా మణులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. జోరున వర్షం కురుస్తున్నా ఏమాత్రం లెక్కచేయకుండా మంత్రి వాకిటి శ్రీహరి - వాకిటి లలిత దంపతులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా మణులతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో అలరించారు.

రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాంలీలా మైదానంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయగా... ఊహించని స్థాయిలో భారీ వర్షం కురిసినా... మహిళలు అదే స్థాయిలో హుషారును చూయిస్తూ బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. వారితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు సైతం జోరున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక పూజలు నిర్వహించి, బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. బతుకమ్మ దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, సుభిక్షంగా పంటలు పండి ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న సోదరీమణులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏపిఎం శ్రీనివాసులు , మహిళా సమైక్య సంఘాల సభ్యులు , మున్సిపల్ ఆర్పీలు , మక్తల్ మున్సిపల్ పట్టణ మహిళలు ఇతర అధికారులు, సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సంగారెడ్డి లలిత హాస్పిటల్ లో బతుకమ్మ సంబరాలు చివరి రోజు సందర్భంగా డాక్టర్ లలిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిమజ్జనం



సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 29 న్యూస్ తెలంగాణ ఘనమైన సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను సంగారెడ్డి లలిత హాస్పిటల్ లో డాక్టర్ హట్కర్ లలిత శ్రీనివాస్ అంగరంగా వైభవంగా చివరి రోజునిర్వహించారు

తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి లలిత హాస్పిటల్ ప్రాంగణాన్ని వర్ణశోభితంగా ఆహ్లాదకరంగా, భక్తి పారవశ్యంతో సద్దుల బతుకమ్మ పండుగ వాతావరణాన్ని తలపించేలా రూపొందించారు.

హాస్పటల్ డాక్టర్ స్టాఫ్ నర్స్ స్టాఫర్స్ సంప్రాదయ వస్త్రధారణలో బతుకమ్మ చుట్టూ చేరి ప్రత్యేకంగా రూపొందించిన పాటలకు నృత్యాలు చేస్తూ, బతుకమ్మను కీర్తిస్తూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బతుకమ్మ పండుగను మరింత శోభను తీసుకొచ్చారు.



జానపద గేయాలు, కోలాటాలు, మన తెలంగాణ యాస, బాషా, బావుకతను కలిగిన పాటలకు కదం కలుపుతూ ఒక బతుకమ్మ తలపించేలా కన్నుల పండుగగా, అద్వితీయంగా లలిత హాస్పిటల్ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాన్ని మన బతుకమ్మ పండుగ ఔనత్యాన్ని తెలియజేశాల కనుల విందుగా బతుకమ్మ సంబరాలు చివరి రోజు నిర్వహించిన సంగారెడ్డి లలిత హాస్పిటల్, యజమాని డాక్టర్ హట్కర్ లలిత శ్రీనివాస్, డాక్టర్ కిరణ్, హాస్పటల్ లో డాక్టర్ , స్టాఫ్ నర్స్, వివిధ వృత్తిలో పనిచేసే ఆడపడుచులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా చివరి రోజు ఆటపాటలతో నిమజ్జనం చేయడం జరిగింది

## రెండు నెలల క్రితం మంత్రి కి వినతి పత్రం ఇచ్చిన సందర్భం బిజ్వార్ పాఠశాలలో టాయిలెట్స్ ను తక్షణమే పూర్తి చేయాలి

### హై స్కూల్ విద్యా కమిటీ మాజీ విద్యావేత్త మహేష్ గౌడ్..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వర్ గ్రామం.పరిధిలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థుల కోసం నిర్మిస్తున్న టాయిలెట్స్ ను తక్షణమే పూర్తి చేయాలని హై స్కూల్ విద్యా కమిటీ మాజీ విద్యావేత్త మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సోమవారం పాఠశాలలో సుమారు రూ.35 లక్షల నిర్మాణ వ్యయంతో నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి మాట్లాడారు.టాయిలెట్స్ నిర్మాణ పనులు ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇంకా పూర్తి కాలేదని దీనికిగాను గుత్తేదారులను ప్రశ్నించగా పూర్తిస్థాయిలో బిల్లులు రాలేకపోవడం వల్ల అలాగే వదిలేశామని తెలిపారని పేర్కొన్నారు.అందుకుగాను రెండు నెలల క్రితం మంత్రి వాకిటి శ్రీహరి వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తమై గ్రామానికి విచ్చేయగా మంత్రి కి వినతి పత్రం కూడా సమర్పించామని,మంత్రి ఎంపీడీవోను పరిశీలించి తక్షణమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.రెండు నెలల నుంచి ప్రస్తుతం ఎలాంటి టాయిలెట్స్ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రిగారి ఆదేశాలంటే అధికారులకు అలసత్వమా లేక ప్రజాప్రతినిధులకు నిర్లక్ష్యమా అని ఆయన ప్రశ్నించారు.తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు మరుగుదొడ్లను పరిశీలించి పూర్తిస్థాయిలో గుత్తేదారులకు నిధులు విడుదల చేసి, టాయిలెట్స్ ను పూర్తిచేసి విద్యార్థిని,విద్యార్థుల ఇక్కట్లను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ప.గో : పాలకొల్లు ఏరియా ఆస్పత్రిలో మెగా వైద్య శిబిరం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి నిమ్మల రామానాయుడు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళల ఆరోగ్య పరిరక్షణకు 'స్వస్థ నారీ సశక్త్ పరివార్' పథకం దోహదం. ఈ పథకం ద్వారా మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలకు వీలుంటుంది : మంత్రి నిమ్మల రామానాయుడు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 29 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటాపాటలతో గౌరమ్మను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే పండుగే బతుకమ్మని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ, ఎడి సర్వే అండ్ ల్యాండ్, జిల్లా ట్రెజరీ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా బతకమ్మ సంబరాలు జరిగాయి. తీరొక్క పూలతో పెద్దగా బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో ఘనంగా బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి శారద, ఎడి సర్వే అండ్ ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంఛార్జి ట్రేజరీ అధికారి హైదర్ అలీ, మహిళ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోషణ మాసంకు సంబంధించి పౌష్టికాహారం, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి టీచర్లు తయారు చేసిన మెటిరియల్ పై జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అదనపు కలెక్టర్ చూసారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసిరె వెన్యూ పెండింగ్ అంశాల పై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు...






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 29 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. తహసీల్దార్ లాగిన్ ఐడిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరిగతిన పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసిరె వెన్యూ పెండింగ్ అంశాల పై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, ఆర్ఓఆర్, టిజిపాస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహిస్తు త్వరితగతిన పెండింగ్ క్లియర్ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగా సమీక్షించి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు జారీ చేసారు. ప్రభుత్వ భూములను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కుల, నివాస ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చొరవ తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాం ప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ( 58 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 29 జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్ట ర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 58 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ దుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు**
**రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ**
**సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు ఆనం, కొల్లు రవీంద్ర**
**పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు**
**ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూ సెప్టెంబర్ 29**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి




చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది.

## ప్రాణాలను కాపాడిన డయల్ 100 పోలీసు సిబ్బందికి సన్మానం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ రైల్వే ట్రాక్పై ఆత్మహత్య కు ప్రయత్నించిన నారాయణపేట బహార్ పేటకు చెందిన లాలూ అనే వ్యక్తిని సమయానికి గుర్తించి ప్రాణాలను రక్షించిన డయల్ 100 పోలీసు సిబ్బంది నరేష్, శ్రీహరిలను మక్తల్ సీఐ రామ్ లాల్ అభినందించి సన్మానించారు. డయల్ 100 సమాచారం అందుకున్న సిబ్బంది నరేష్, శ్రీహరి ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది చూపిన అప్రమత్తత ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

## మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' ప్రధాని మోదీ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

ఫైనల్లో పాక్‌ను భారత్ మట్టికరిపించడంపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు చేశారు. యుద్ధభూమిలోనూ, మైదానంలోనూ ఒక్కటే ఫలితమన్నారు. "మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' కనిపించింది. ఎక్కడైనా ఫలితం ఒక్కటే. ఇండియా గెలిచింది. భారత క్రికెటర్లకు అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు. కాగా పాక్‌ను తిలక్ వర్మ గట్టి దెబ్బకొట్టి విజయ తిలకం దిద్దాడు

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఘన సన్మానం

**టీజేఎంయు మండల అధ్యక్షులు,మరియు నియోజకవర్గ అధ్యక్షులు**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని,టీజేఎంయు జిల్లా ఆఫీసు నందు నూతన నూతనంగా నియమించబడిన, అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించిన, టీజేఎంయు మండల అధ్యక్షులు మరియు నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ బలోపేతానికి, నా వంతు బాధ్యతగా పని చేస్తానని,రాష్ట్ర కమిటీ న మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మరియు స్టేట్ జాయింట్ సెక్రెటరీ సతీష్,స్టేట్ జెనరల్ సెక్రటరీ సురేష్ యాదవ్, తెలంగాణ స్టేట్ ఈసీ మెంబర్ చామల ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో టీజేఎంయు యూనియన్ ని బలోపేతం చేయడానికి నా వంతు కృషిగా, ప్రతి మండల కేంద్రంలోని, మండల అధ్యక్షులు కార్యదర్శిలతో సంప్రదించి, ఎక్కువమందిని సభ్యులు చేర్పించడంలో నా వంతు, బాధ్యతగా పనిచేస్తానని, జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా, జర్నలిస్టుల సమస్యల సాధనకై, వారి సమస్యల పరిష్కారానికి, శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, వారికి వచ్చే బెనిఫిట్స్, జర్నలిస్టులకు చేర్చే వరకు, అవి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్సు పాసులు, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లులు, అదేవిధంగా జర్నలిస్టులపై దాడులపై, జర్నలిస్టులో పై అక్రమ కేసులను, ఎత్తి వేసే వరకు నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర నాయకత్వం ఏ పిలుపునిచ్చిన,సూచన మేరకు పనిచేస్తానని, నివాస్ న్యూస్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి,వెంకటేశ్వర్లు,కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు అపర్ణ,చుంచుపల్లి మండల అధ్యక్షులు అరుణ్ తేజ,కొత్తగూడెం మండల అధ్యక్షులు బానోత్ రామ్ నాయక్,చంద్రుగొండ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జూలూరుపాడు మండల కార్యదర్శి మార్కు, టీజే ఎం యు కమిటీ మెంబర్ రవీందర్, తదితరులు పాల్గొని యొక్క కార్యక్రమం విజయవంతం చేసినారు.

## భద్రాచలం ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా మధుకర్ బాధ్యతలు స్వీకరణ



**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాచలం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా టి. మధుకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ విభాగంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌గా పనిచేసిన సత్యానందం బదిలీపై హైదరాబాద్ వెళ్ళడంతో, ఆయన స్థానంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పాల్వంచ డివిజన్‌లో డీఈగా విధులు నిర్వహిస్తున్న మధుకర్ ను పదోన్నతిపై భద్రాచలం ఐటిడిఏ కార్యాలయానికి బదిలీ చేసింది.బాధ్యతలు స్వీకరించిన అనంతరం, కార్యాలయంలోని సిబ్బంది మధుకర్‌ను ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి తనిఖీలు షురూ... అమల్లోకి ఎన్నికల కోడ్

**మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్**




**హైదరాబాద్ నివాస్ న్యూ సెప్టెంబర్ 29**

తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్మెత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.

ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ , జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

సరైన పత్రాలు ఉంటేనే అనుమతి

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

అధికారులకు చూపించాల్సిన ఆధారాలు

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి...

వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు...

ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు.

వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

## హైదరాబాద్ అంబర్‌పేట్ వద్ద నిర్మించిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లను ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ప్రారంభించారు. వీటికి తోడు మురుగునీటి శుద్ధికోసం రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్టీపీలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 రూ. 539.23 కోట్లతో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ఆరు ఎస్.టి పి ప్లాంట్లను ప్రారంభించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి అంబర్‌పేట ఎస్టీపీని పరిశీలించారు.

ముఖ్యమంత్రి ప్రారంభించిన ఎస్టీపీల వివరాలు

1. అంబర్‌పేట, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో (రూ. 319.43 కోట్లు) 212.50 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన అంబర్‌పేట్ ఎస్టీపీ.
2. రాజేంద్రనగర్ పరిధిలో (రూ. 109.24 కోట్లు) నిర్మించిన 64 ఎం ఎల్.డి సామర్థ్యం గల అత్తాపూర్ ఎస్టీపీ.
3. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో (రూ. 44.46 కోట్లు) నిర్మించిన 25 ఎం ఎల్ డి సామర్థ్యం గల ముల్లకతువా ఎస్టీపీ.
4. కుత్బుల్లాపూర్ పరిధిలో (రూ. 34.13 కోట్లు) నిర్మించిన 14 ఎం ఎల్ డి సామర్థ్యం గల శివాలయ నగర్ ఎస్టీపీ.
5. కుత్బుల్లాపూర్ పరిధిలో (రూ. 13 కోట్లు) నిర్మించిన 10 ఎం.ఎల్డి సామర్థ్యం గల వెన్నలగడ్డ ఎస్టీపీ.
6. ?శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో (రూ.18.97 కోట్లు) నిర్మించిన 07 ఎం ఎల్ డి సామర్థ్యం గల పాలపిట్ట ఎస్టీపీ. వీటికి తోడుగా మురుగునీటి శుద్ధి కోసం రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్ టి పి లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

1. రూ. 1878.55 కోట్లతో ప్యాకేజీ-1 లో 16 ఎస్టీపీలు.
2. రూ. 1906.44 కోట్లతో ప్యాకేజీ-2 లో 22 ఎస్టీపీలు.
3. రూ. 64.11 కోట్లతో PPP మోడల్‌లో ఒక ఎస్టీపీ.

## లోకేశ్ అన్నా ఇది నీకోసమే అంటూ తిలక్ వర్మ గిఫ్ట్. ముగ్ధుడైన నారా లోకేశ్

**ఆసియా కప్ విజేత భారత్**
**ఫైనల్లో పాకిస్థాన్ పై అద్భుత విజయం**
**భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ**
**నారా లోకేశ్ కు తన క్యాప్ ను కానుకగా ఇచ్చిన తెలుగు క్రికెటర్**

**ఆంధ్రప్రదేశ్ నివాస్య సెప్టెంబర్ 29**

తమ్ముడూ నీ చేతుల మీదుగా అందుకునేందుకు ఎదురుచూస్తుంటానన్న లోకేశ్ దుబాయ్ లో గతరాత్రి జరిగిన ఆసియా కప్-2025 ఫైనల్లో టీమిండియా అద్భుత విజయం సాధించడం తెలిసిందే. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను ఓడించి 9వ సారి కప్ కైవసం చేసుకోవడంలో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ ప్రధాన పాత్ర పోషించాడు. టాప్-3 బ్యాటర్లు పెవిలియన్ చేరిన క్రమంలో ఎంతో నిబ్బరంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. వర్మ 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కాగా, మ్యాచ్ అనంతరం ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. తన క్యాప్ ను తిలక్ వర్మ ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కు కానుకగా ఇచ్చాడు. లోకేశ్ అన్నా ఇది నీకోసమే... ప్రేమతో ఇస్తున్నాను అంటూ ఆ క్యాప్ పై రాసి సైన్ చేశాడు. ఈ మేరకు వీడియో పంపించాడు. దీనిపై మంత్రి నారా




లోకేశ్ స్పందించాడు. తిలక్ వర్మ అభిమానం తనను ముగ్ధుడ్ని చేసిందని పేర్కొన్నాడు. "తమ్ముడూ... నీ ప్రేమ పట్ల ఎంతో సంతోషిస్తున్నాను. నువ్వు భారత్ తిరిగిరాగానే ఆ క్యాప్ ను నీ చేతుల మీదుగా అందుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటాను నువ్వు ఛాంపియన్" అంటూ ట్వీట్ చేశారు.

## డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణం తీపికబురు

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు కొత్త శుభవార్త అందించింది**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

స్త్రీనిధి కింద రెండు ప్రత్యేక పథకాలు ప్రారంభం ఎన్టీఆర్ విద్యాలక్ష్మి / ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి

అర్హత: డ్వాక్రా సంఘంలో కనీసం 6 నెలలు పూర్తిచేసిన సభ్యురాలు

ఇప్పటికే బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి లేదా ఇతర రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నవారికి వర్తింపు

పథకాలు బయోమెట్రిక్ ఆధారంగా అమలు

ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకం

గరిష్ఠంగా ఇద్దరు పిల్లల చదువులకు రుణం

రూ.10,000 నుంచి రూ.1 లక్ష వరకు సహాయం

కేవలం 4% వడ్డీ (పావలా వడ్డీ)

గరిష్ఠంగా 48 వాయిదాల్లో చెల్లింపు

అడ్మిషన్ లెటర్, ఫీజు రసీదు తప్పనిసరి

దరఖాస్తు చేసిన 48 గంటల్లో ఖాతాలో నేరుగా నగదు జమ




ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకం

సభ్యురాలి కుమార్తె వివాహ ఖర్చులకు వర్తింపు

రూ.10,000 నుంచి రూ.1 లక్ష వరకు రుణం

4% వడ్డీ (పావలా వడ్డీ)

గరిష్ఠంగా 48 వాయిదాల్లో చెల్లింపు

లగ్న పత్రిక, పెళ్లి ఖర్చు అంచనా పత్రాలు తప్పనిసరి

పరిశీలన అనంతరం సభ్యురాలి ఖాతాలో నేరుగా నగదు జమ అవుతుంది.

## ఆర్టీసీ నూతన ఎండీగా వై. నాగిరెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 ఆర్టీసీ నూతన మేనేజింగ్ డైరెక్టర్ గా ఐపీఎస్ అధికారి వై నాగిరెడ్డి బాధ్య తలు స్వీకరించారు. ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా సేవలందించిన సజ్జనారు హైదరాబాద్ సీపీగా బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న నాగిరెడ్డిని ఆర్టీసీ ఎండీగా ప్రభుత్వం తాజాగా నియమించింది. దీంతో ఆర్టీసీ ఎండీగా సజ్జనార్ బాధ్యతలు నేడు చివరి రోజు కావటంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ వ్యక్తిలా ప్రయాణించారు




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జీలుగుమిల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002లో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పదో తరగతి ఉత్తీర్ణత అయి 24 సంవత్సరాలు తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం తో పాటు విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు.అనంతరం అప్పటి ఉపాధ్యాయులను కలుసుకొని వారిని మెమెంటో, శాలువ లతో సన్మానించినట్లు తెలిపారు.అప్పటి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కునూరు : మండలంలోని జెడ్పి హైస్కూల్‌లో 2015లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి 2015లో బోధన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరూ హాజరై, విద్యార్థులతో కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# వి.సి. సజ్జనార్, ఐపీఎస్ అదనపు డీజీపీ

## ఆర్టీసీతో నాలుగేళ్ల నా ప్రయాణం ముగిసింది

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29

ప్రియమైన టీజీఎస్ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు!! నేను తేది 03.09.2021 నాడు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టీసీకి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాను. మీ అందరి సహాయ సహకారాల వల్ల నాలుగేళ్లకు పైగా ఈ పోస్టింగ్‌లో కొనసాగాను. నేను బాధ్యతలు స్వీకరించేనాటికి సంస్థ చాలా కష్టకాలంలో ఉంది. ఆ సమయంలో ఆర్థిక లోటుతో సంస్థ మనుగడ ఉంటుందా? లేదా? అనే భయం అందరిలోనూ గూడుకట్టుకుని ఉంది.హౌ

అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి సంస్థను బయటికి తీసుకువచ్చేందుకు అందరి అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని.. ఉన్నతాధికారులు, ఆర్థికహౌ నిపుణులతో చర్చించాం. అనేక మేధోమథన సదస్సులు నిర్వహించి.. ప్రతి ఉద్యోగిని సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేశాం. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న నానుడిని అందరం కలిసి నిరూపించాం. ఈ నాలుగేళ్లు అనేక ఒడిదొడుకులతో మన ప్రయాణం సాగినప్పటికీ.. మీ అందరి సంపూర్ణ మద్దతుతో సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చగలిగాము.హౌ మీ సహకారంతో అనేక కీలక సంస్కరణలను అమలు చేశాం. పాత బస్సులను కొత్త బస్సులతో రిప్లేస్ చేయడం, ఏడాదికి రూ. 9000 కోట్లకు పైగా రాబడి సాధించడం, కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆస్పత్రిని తీర్చిదిద్దడం,హౌ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌ల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల ద్వారాహౌ మిమ్మల్ని సాధికారత చేయడం వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టాం. మీ అందరి కృషి, పట్టుదలతో పాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని నేను గర్వంగా చెబుతున్నాను.

గత నాలుగేళ్ల కాలంలో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటూనే.. ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. నేను మొదట మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 1వ తేదిన జీతాలు ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న, 2017కు సంబంధించిన 21 శాతం ఫిట్‌మెంట్‌ను ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రకటించి.. ఇచ్చాం. పెండింగ్ లో ఉన్న డీఏలన్నింటినీ దశల వారీగా చెల్లించాం.

ముఖ్యంగా ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని భావించి.. నాలుగేళ్లలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను మూడు సార్లు నిర్వహించాం. 44 వేల ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్స్‌ను రూపొందించాం. ఉద్యోగుల జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు చేయించాం. ఈ ఛాలెంజ్‌లలో వైద్య పరీక్షలు చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలున్న సుమారు 1000హౌ మంది ఉద్యోగుల, వారి జీవిత భాగస్వాముల ప్రాణాలను కాపాడుకున్నాం. తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా రూపొందించుకుని.. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రకటించిన 48 గంటల్లో మనం అమలు చేశాం. ప్రతి రోజు సగటున 35 లక్షల మంది మహిళలు ఈ స్కీమ్ ను వినియోగించుకుంటున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల సహకారంతో ఆర్టీసీ తిరిగి తన కాళ్లపై తాను




నిలబడేలా కృషి చేశాం. సంస్థ ప్రకటించిన ప్రతి ఛాలెంజ్ ను విజయవంతం చేశాం. ఈ మహాయజ్ఞంలో నాతో కలిసి పనిచేసిన ప్రతి అధికారికి, ఉద్యోగికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిజేస్తున్నాను.హౌ గతంలోనూ మీరే సంస్థలో విధులు నిర్వర్తించారు. అప్పుడు ఇప్పుడూ సంస్థలో ఎంత తేడా వచ్చిందో మీకు తెలియనిది కాదు.హౌ

ఒక మహాకవి చెప్పినట్లుగా 'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురుచూసి మోసపోకుమా' అన్నది నిజం. సంస్థలోని ప్రతి ఉద్యోగి కూడా ఈ సంస్థ నాది అనే భావనతో శక్తివంచన లేకుండా అంకితభావంతో ప్రతి క్షణాన్ని ఒక సవాల్ గా తీసుకుని ముందుకెళ్లాలి. ప్రయాణికులకు మరింతగా మెరుగైన, నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలు పొందినట్లైతే, సంస్థ రాబోయే కాలంలో ఎంతో వృద్ధి చెందుతుందనే నమ్మకం నాకుంది. 'ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్లు' అనే విషయం ఎప్పుడు మన హృదయాల్లో నాటుకుపోవాలి. ప్రయాణికుల పట్ల చాలా గౌరవంతో మెలగాలి.హౌ

చివరగా.. ఆర్టీసీకి పరిమిత కాలంలో అపరిమిత పేరు ప్రతిష్ఠలు దక్కడంలో మనమంతా చేయి చేయి కలిపి పనిచేశాం. భవిష్యత్‌లోనూ మీరంతా ఇలానే పనిచేస్తూ దేశంలోనే అత్యున్నత రవాణా సంస్థగా.. మన టీజీఎస్ఆర్టీసీని నిలబెడతారని ఆశిస్తున్నాను. ఆర్టీసీతో నాలుగేళ్ల ఈ పయనం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది.హౌ భవిష్యత్‌లో నేను ఎక్కడ ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థవ్యవస్థకు, ఈ గొప్ప సంస్థకు నా మద్దతు కొనసాగుతుంది. ప్రజలకు రవాణా సేవలందించే ఈ గొప్ప సంస్థలో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ.. మీ.. వీసీ సజ్జనర్.

# సత్యనారాయణ కాలనీలో దేవి నవరాత్రి వేడుకలు: ముప్పు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు, అన్నదానం



నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 29 నాగారం పట్టణ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో దేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నం రాజు లావణ్య శ్రీనివాస్, అన్నం రాజు సుమిత్ర సురేష్, నిమ్మల శ్రీనివాస్, సాయినాథ్ గౌడ్, ఉమా శంకర్ గౌడ్, నాగరాజు,



సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాలనీ వాసులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

# హాజీపూర్‌లో నకిలీ నోట్ల కలకలం : ఆ బ్యాంకు పేరుతో నోట్లు

మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 మంచిర్యాల హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్లు కలకలం రేపాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గుడిపేటలో నోట్ల మార్పిడికి పాల్పడ్డారు. దుండగులు నోట్ల మార్పిడి చేస్తున్న సమయంలో వారిపై అనుమానం వచ్చిన స్థానికులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. గుడిపేటలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో నోట్ల మార్పిడి




చేస్తుండగా.. ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకుని వారిని పట్టుకుని, నిందితుల నుంచి నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నోట్లు చిల్డ్రన్ బ్యాంకు పేరుతో ముద్రించినట్టు గుర్తించామని స్పష్టం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. నిందితులను రిమాండ్‌కు తరలించి విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు..

# ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి:జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో,దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరి ఇసుక,కంకర దందా చేస్తున్న మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్,ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అదేవిదంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచిన ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక,కంకర,గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై,పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల జేబీపీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మురళి,సోనూ పాల్గొన్నారు


# భావితరాలకు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలి : ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోటక్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హరీష్ కు మొక్కలు వితరణ చేసిన ప్రకృతి ప్రేమికుడు బాలునాయక్. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ..సమస్త మానవాళికి మనుగడకు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో.. తమ పుట్టిన రోజు,పెండ్లి రోజున, ఏదైనా శుభకార్యం రోజు..ఒక మొక్క నాటి..పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. పిల్లలకు ఆస్తులతో పాటు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలని ఆయన అన్నారు.

# స్పీడ్ పోస్టులో రిజిస్టర్ పోస్టు విలీనం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ సెప్టెంబర్ 29

బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉన్న రిజిస్టర్ పోస్టు విధానాన్ని తపాలా శాఖ స్పీడ్ పోస్టులో విలీనం చేసింది. వాల్యూయాడెడ్ సర్వీసుగా స్పీడ్ పోస్టు కిందే ఇది అందుబాటులో ఉంటుంది.అలాగే దేశవ్యాప్తంగా ఏకీకృత టారిఫ్ను రూపొందించింది. ఓటిపి.ఆధారిత డెలివరీఅనే కొత్త సర్వీసును తీసుకొచ్చింది.అక్టోబరు ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఇవి అమల్లోకి రానున్నాయి.....

# ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సబ్సిడీ.ఆ గైడ్లైన్స్ ఇవే



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29

దేశంలో రూ.2000 కోట్లతో 72,300 పబ్లిక్ ఇ.వి ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్రం గైడ్లైన్స్ రిలీజ్ చేసింది. పి ఎం E-Drive స్కీం కింద ప్రభుత్వ ఆఫీస్లలు, ఆస్పత్రులు, విద్యా సంస్థల్లో ఏర్పాటుకు 100%, రైల్వే స్టేషన్స్, ఎయిర్పోర్ట్స్, బస్ డిపోలు, టోల్ ప్లాజాలు, ఇతర పబ్లిక్ ప్రాంతాల్లో ఏర్పాటుకు 80% సబ్సిడీ ఇవ్వనుంది. ప్రభుత్వ ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్ ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపింది.

# ఎంపీ మిథున్ రెడ్డి కి బెయిల్



ఆంధ్రప్రదేశ్ నివాస్ సెప్టెంబర్ 29

లిక్కర్ స్కాం కేసులో ఏ4గా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి ఊరట దక్కింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ విజయవాడు ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు ష్యూరిటీలు, రూ. 2 లక్షల పూచీకత్తు, వారంలో రెండు సార్లు విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో మిథున్ రెడ్డి రేపు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

# రూ.334 కోట్ల అవినీతి చైనా మాజీ మంత్రికి మరణశిక్ష!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 చైనా రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. అవినీతి చర్యల్లో భాగంగా మాజీ మంత్రి టాంగ్ రెన్‌జియాన్‌కు మరణశిక్ష విధించింది. రూ.334 కోట్ల మేర లంచాలు తీసుకున్న వ్యవహారంలో ఆయన పై ఈ మేరకు చర్యలు తీసుకుంది. అదేవిధంగా ఆయన రాజకీయ కార్యకలాపాలపై జీవితకాల నిషేధం విధిస్తూ.. జిలిన్ ప్రావిన్స్‌లోని కోర్టు తీర్పు చెప్పింది. ఆయన వ్యక్తిగత ఆస్తులను జప్తు చేయాలని, లంచం సొత్తునూ స్వాధీనం చేసుకుని దేశ ఖజానాకు అప్పగించాలని ఆదేశించిందిది



# ఎయిర్ పోర్టుకు, స్కూళ్లకు బాంబు బెదిరింపులు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29
ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (IGI) లో బాంబు పెట్టినట్లు ఆదివారం మధ్యాహ్నం పోలీసులకు మెయిల్స్ వచ్చాయి. ఎయిర్‌పోర్టుతో పాటు రెండు స్కూళ్లు, కొన్ని సంస్థలలో కూడా బాంబులు పెట్టి పేల్చేస్తామని దుండగులు బెదిరించారు. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్టులో, బెదిరింపులు వచ్చిన స్కూళ్లలో భారీ తనిఖీలు చేసి, భద్రతను పెంచారు. ఈ బెదిరింపులు స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీశాయి.

# తపాలా శాఖ కొత్త మార్పులు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29
బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉన్న రిజిస్టర్ పోస్టు విధానాన్ని స్పీడ్ పోస్టులో విలీనం చేసింది. వాల్యూయాడెడ్ సర్వీసుగా ఇది స్పీడ్ పోస్టు కిందే అందుబాటులో ఉంటుంది. దేశవ్యాప్తంగా ఏకీకృత టారిఫ్‌ను రూపొందించింది. అక్టోబరు 1 నుంచి ఓటీపీ ఆధారిత డెలివరీ కొత్త సర్వీసు అమల్లోకి రానుంది. ఉత్తరం డెలివరీ సమయంలో చిరునామాదారు ఫోన్కు ఓటీపీ వస్తుంది, ధృవీకరణ తర్వాతే పోస్టుమన్ ఉత్తరం అందజేస్తారు. ఈ సేవ కోసం నిర్దేశిత టారిఫ్ మీద జీఎస్టీ కాకుండా అదనంగా ఒక్కో ఆర్టికల్‌కి రూ.5 వసూలు చేస్తారు. విద్యార్థులకు స్పీడ్ పోస్టు ధరను 10% తగ్గించారు. బల్క్ సేవలు వినియోగించుకొనే సంస్థలకు 5% ప్రత్యేక తగ్గింపును ప్రవేశపెట్టారు.

# అమరావతిలో త్వరలో ఒకేసారి 12 బ్యాంకుల కార్యాలయాలకు శంకుస్థాపన




అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29
అమరావతిలో అట్టహాసంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా భూమి పూజ.

# పండగ వేల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు తెలిపింది




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29
పండుగ వేళ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ. 400 కోట్లు విడుదల చేసింది. గత వైసీపీ ప్రభుత్వం రూ.4,000 కోట్లు బకాయి పెట్టగా కూటమి ప్రభుత్వం విడతల వారీగా వాటిని చెల్లిస్తూ వస్తోంది. ఇప్పటివరకు రూ.1,600 కోట్లు విడుదల చేశారు.

# ఏపీలో బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ హోంమంత్రి అనిత కాన్వాయ్‌ను అడ్డుకున్న మత్స్యకారులు



అనకాపల్లి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్29
రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ వద్దంటూ మత్స్యకారుల ఆందోళన బల్క్ డ్రగ్ పార్క్‌పై హోంమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ ఈ సమస్యపై కమిటీ వేస్తానని హామీ ఇచ్చిన హోంమంత్రి కమిటీకి అంగీకరించని మత్స్యకారులు.. ఉద్రిక్తత.


# నంద్యాల శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద.




ఆంధ్రప్రదేశ్ వివాస్ న్యూస్ సెప్టెంబర్ 29
ఈ సీజన్‌లో మొదటిసారి 6 లక్షల క్యూసెక్కులు దాటిన వరద. జూరాల, సుంకేశుల నుంచి కొనసాగుతున్న భారీ వరద. శ్రీశైలం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 6,10,484 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 5,90,772 క్యూసెక్కులు. 10 స్పిల్‌వే గేట్లను 23 అడుగుల మేర ఎత్తి 5,21,360 క్యూసెక్కులు విడుదల. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 5 వేల క్యూసెక్కులు విడుదల. ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు విడుదల. కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 29,097 క్యూసెక్కులు విడుదల. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 883.10 అడుగులు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలు. శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 205.22 టీఎంసీలు.

# 3 రిజర్వుడు పదవులు ఇద్దరే ఓటర్లు

## ఖమ్మం జిల్లా రాఘవాపురం గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ స్థితి




ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29
తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో గందరగోళానికి దారితీశాయి. కేవలం ఒకే ఎస్సీ కుటుంబం ఉన్న ఈ గ్రామానికి మూడు ఎస్సీ రిజర్వేషన్ పదవులు కేటాయించారు. ఇక్కడ ఎస్సీ ఓటర్లు తల్లి, కొడుకు ఇద్దరే ఉన్నారు. ఇందులో సర్పంచ్ పదవి ఎస్సీ మహిళకు, 2వ వార్డు మెంబర్ పదవి ఎస్సీ మహిళకు, 4వ వార్డు మెంబర్ పదవి ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి. దీంతో తల్లి కాంపల్లి కోటమ్మ సర్పంచ్‌గా, కొడుకు దావీదు 4వ వార్డు మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అరుదైన పరిస్థితి ఏర్పడింది. ఒక గ్రామంలోని ఓటర్ల సంఖ్యకు, రిజర్వేషన్లకు పొంతన లేకపోవడంతో ఈ విచిత్ర పరిస్థితి నెలకొంది.

# పిహెచ్‌సిల్లో ఒపి నిలిపివేత

ఏలూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి ఏలూరు పరిధిలోని వట్లూరు, చాటపర్రు పిహెచ్‌సిల్లో పనిచేస్తున్న వైద్యులు సోమవారం ఒపి సేవలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. పిహెచ్‌సి వైద్యుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందించే వైద్యుల సమస్యలను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి ఆందోళన కొనసాగిస్తూ ఆన్‌లైన్ రిపోర్టింగ్, 104 సేవలు నిలుపుదల చేశామని, జిల్లా అధికారుల గ్రూపుల నుంచి బయటకు వచ్చేశామని తెలిపారు. సోమవారం ఎమర్జెన్సీ సేవలు మినహా ఒపి వైద్య సేవలను నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పటికీ ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోతే ఏలూరు, విజయవాడలో తీవ్ర ఆందోళనకు దిగుతామని చెప్పారు. పీజీ సీట్లలో పిహెచ్‌సి వైద్యులకు గతంలో 30 శాతం సీట్లు కేటాయించేవారని, గతేడాది 85 జిఒ తెచ్చి పిజి సెట్లను ప్రభుత్వం 15 శాతానికి పరిమితం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరాను సీఎం చంద్రబాబు




విజయవాడ, నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు.

ఘనంగా పుష్కరాల నిర్వహణ

"దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014-19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

# ఢిల్లీలో మిన్నంటిన బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా ఉపాసన, సీఎం రేఖా గుప్తా

ఢిల్లీ యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
నాలుగు వేల మందికి పైగా హాజరైన తెలుగు విద్యార్థులు, కుటుంబాలు
కార్యక్రమానికి హాజరైన ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా
గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త ఉపాసన కామినేని
సంప్రదాయాన్ని నిలబెడుతున్న యువతను అభినందించిన ఉపాసన



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 దేశ రాజధాని ఢిల్లీ బతుకమ్మ సంబరాలతో కళకళలాడింది. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే పూల పండుగను తెలుగు స్టూడెంట్స్ అసోసియేషన్ (టీఎస్ఏ) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఢిల్లీ యూనివర్సిటీలోని రామ్ జస్ కాలేజీ మైదానంలో జరిగిన ఈ వేడుకకు నాలుగు వేల మందికి పైగా తెలుగు విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖా గుప్తా హాజరై బతుకమ్మ పూజలో పాల్గొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్, స్టార్ హీరో రాంచరణ్ భార్య ఉపాసన... ముఖ్యమంత్రితో కలిసి వేదికను పంచుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాసన మాట్లాడుతూ, "బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళా శక్తికి, సామాజిక ఐక్యతకు, సృజనాత్మకతకు అద్దం పడుతుంది. దసరా స్ఫూర్తితో ముడిపడి ఉన్న ఈ వేడుక ఉత్సాహాన్ని, విజయాన్ని సూచిస్తుంది" అన్నారు. ఢిల్లీలో తెలుగు యువత ఇంత ఘనంగా మన సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లడం గర్వంగా ఉందని ఆమె ప్రశంసించారు. తెలంగాణ సంస్కృతిని గౌరవించినందుకు ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్ఏ అధ్యక్షుడు వివేక్ రెడ్డి, సలహాదారు కార్తీక్ రెడ్డిల పర్యవేక్షణలో ఈ వేడుక అద్భుతంగా జరిగింది. సంప్రదాయ పూజలు, బతుకమ్మ నృత్యాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాసనను నిర్వాహకులు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. దసరా పండుగ వాతావరణంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుక, ఢిల్లీలోని తెలుగు విద్యార్థుల మధ్య ఐక్యతను, సాంస్కృతిక బంధాన్ని మరింత బలోపేతం చేసిందని చెప్పవచ్చు.

# కరూర్ తొక్కిసలాట బాధితుల పరామర్శకు కేంద్ర మంత్రులు

ఢిల్లీ)హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 తమిళనాడులోని కరూర్లో ఈ నెల 27న జరిగిన తొక్కిసలాటలో 40 మందికి పైగా చనిపోయిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ఇవాళ కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ఎల్ మురుగన్ కరూర్కు వెళ్లారు. ఆయా కుటుంబాలతో మాట్లాడుతూ తొక్కిసలాట జరిగిన తీరును తెలుసుకుంటున్నారు. అటు టి వి కే చీఫ్ విజయ్ ఇప్పటివరకూ పరామర్శకు వెళ్లకపోవడంపై విమర్శలొస్తున్నాయి



# నేటి నుంచి హైదరాబాద్ లో రూ.5కే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ప్రారంభం



**హైదరాబాద్ నివాస్ సెప్టెంబర్ 29**

తెలంగాణ : హైదరాబాద్?లో రూ.5కే బ్రేక్?ఫాస్ట్? స్కీమ్ సెప్టెంబర్ 29 నుంచి? ప్రారంభం కానుంది. ఇన్?చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మోతీ నగర్, మింట్ కాంపౌండ్?లో ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. మొదటి దశలో 60 కేంద్రాల్లో, ఆ తర్వాత నగర వ్యాప్తంగా 150 ఇందిరమ్మ క్యాంటీన్లలో ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. రోజుకు 25 వేల మందికి మిల్లెట్ టిఫిన్స్ అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇడ్లీ, ఉప్మా, పూరి, పొంగల్ వంటివి మెనూలో ఉంటాయి. ఒక్కో ప్లేట్?కు రూ.19 ఖర్చవుతుండగా, రూ.14 జీహెచ్ఎంసీ భరిస్తుంది. కాగా, ఈ క్యాంటీన్లకు ఆదివారం సెలవు.

# డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్ త్వరలో రెండు కొత్త పథకాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

ఆంధ్రప్రదేశ్ : డ్వాక్రా మహిళలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వీరి కోసం త్వరలో రెండు పథకాలకు శ్రీకారం చుట్టనుంది. డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు అండగా నిలిచేందుకు 'ఎన్టీఆర్ విద్యాలక్ష్మి', ఆడబిడ్డల వివాహాలకు చేయూతనిచ్చేలా 'ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మి' పథకాలను అమల్లోకి తీసుకురానుంది. ఈ రెండు పథకాల కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వార్షా రూ.లక్ష వరకు పావలా వడ్డీకి రుణం ఇస్తారు. ఇప్పటికే వీటికి సీఎం చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.హరిత



**సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూ సెప్టెంబర్ 29**

జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు కలెక్టర్ సందీప్ కుమార్ జా వివాదాస్పద పని తీరుతో అటు హై కోర్టు, ఇటు ప్రభుత్వ పెద్దల అగ్రహానికి గురి కావడంతో వేటు వేసిన విషయ0 తెలిసిందే.

# కరీంనగర్ గ్రూప్-1, 2, 3, 4 ఫలితాల్లో సత్తా చాటిన కీర్తన



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

కరీంనగర్ జిల్లా కొండాపూర్కు చెందిన బింగి కీర్తన వైద్యురాలిగా పేదలకు సేవ చేయాలనే తన కలను స్వల్ప తేడాతో కోల్పోయినా, ప్రజాసేవకు మరో మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రభుత్వాధికారిణి కావాలనే లక్ష్యంతో గ్రూప్స పరీక్షలకు సిద్ధమై, గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్గా, గ్రూప్-1లో ఎంపీడీవోగా, గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సైగా, గ్రూప్-3లోనూ విజయం సాధించారు. వైద్యురాలిగా సేవ చేయలేకపోయినా, అధికారిణిగా ప్రజాసేవ చేస్తానని ఆమె తెలిపారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించానని కీర్తన పేర్కొన్నారు.

# గుడ్ న్యూస్ ఇక మీ గ్యాస్ కనెక్షన్‌ను సిమ్‌లాగా పోర్ట్ చేసుకోవచ్చు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

వంట గ్యాస్ వినియోగదారులకు శుభవార్త. మొబైల్ నంబర్ పోర్టబిలిటీ తరహాలో త్వరలో ఎల్ పి జి కనెక్షన్లను కూడా మరో కంపెనీకి మార్చుకోవడానికి అనుమతించే "ఎల్. పి.జి ఇంటర్ఆపరబిలిటీ"పై పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు (PNGRB) ఒక ముసాయిదాను సిద్ధం చేసింది. దీనిపై వినియోగదారులు, పంపిణీదారుల నుండి సూచనలు కోరింది. 2013లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ విధానం, అప్పట్లో డీలర్‌ను మార్చుకునే పరిమిత అవకాశాలను ఇచ్చింది. ఇప్పుడు కంపెనీల మధ్య పోర్టబిలిటీని పరిశీలిస్తోంది. ఈ మేరకు పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ.. పెరుగుతున్న వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# ఉత్కంఠపోరులో భారత్ ఘన విజయం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29**

పాకిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో భారత్ గెలుపు. చివరి నిమిషం వరకు టెన్షన్ పెట్టిన మ్యాచ్. ఆసియాకప్ ఫైనల్లో పాక్‌ను చిత్తు చేసిన టీమిండియా. ఆసియాకప్ 2025 విజేత భారత్. హై ఓల్టేజ్ మ్యాచ్‌లో పాక్‌పై ఘన విజయం. భారత్‌కు విజయాన్ని అందించిన తిలక్ వర్మ. 146 పరుగులకు పాక్ ఆలౌట్. 5 వికెట్ల నష్టానికి భారత్ 150 పరుగులు. సంబరాల్లో మునిగిపోయిన క్రికెట్ ఫ్యాన్స్.

# అమల్లోకి ఎన్నికల కోడ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. మొత్తం నెల రోజుల పాటు సుదీర్ఘంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నారు.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు సుభిక్షం**
**సంస్కృతి - సంప్రదాయం ఐక్యతలు నిలబెట్టి బతుకమ్మ**
**ఆర్‌జీకే కాలనీలో సద్దుల బతుకమ్మ మహోత్సవం**





హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ (సెప్టెంబర్ 29) ప్రకృతిని పూజించే సాంస్కృతిక మహోత్సవం బతుకమ్మకు ఆర్‌జీకే కాలనీ 13వ బ్లాక్ వేదికైంది. సోమవారం నాడు జరిగిన సద్దుల బతుకమ్మ పూజలు అంబరాన్నంటిన సందడిని సాక్షిగా చేశాయి. తెలుగు ఆడబిడ్డల ఆరాధనతో బతుకమ్మ పూలతో పులకరించింది. తంగేడు, గన్నేరు, గులాబీ, చామంతి తదితర పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ అమ్మలక్కలు పవిత్ర జలాలతో పూజలు చేసి, సాక్షాత్తు గౌరీదేవిని ఆరాధించారు. కుటుంబాల సుఖశాంతులు, సమాజం క్షేమం కోసం భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. పూజల అనంతరం ఆటలు, కోలాటాలు, జాజులతో వేదిక ఉత్సాహంగా మారింది. భక్తి, ఆనందం, ఐక్యతలతో కలసికట్టుగా జరుపుకున్న ఈ వేడుకలో ప్రతి ఒక్కరి హృదయం ఆనందంతో మిన్నంటింది.

ఈ సందర్భంగా కాలనీ పెద్దలు అన్నారు %-

"ప్రకృతిని కాపాడుతూ, గౌరీమాతను ఆరాధించే బతుకమ్మ పండుగ తెలుగు సంస్కృతి గర్వకారణం. ఈ పండుగ మనకు ప్రకృతి పట్ల గౌరవం నేర్పుతుంది. పూలను పూజించేంత ప్రేమను పర్యావరణానికి కూడా చూపాలి" అని.

అమ్మలక్కలు బతుకమ్మకు వీడ్కోలు పలుకుతూ భక్తితో ప్రార్థించారు

"అచ్చే ఏడాది వరకు మాకు చల్లగా చూడమా గౌరీమాత కుటుంబాలపై నీ దీవెనల వర్షం కురిపించు" అని పూజించారు.

సమాజానికి బతుకమ్మ సందేశం

బతుకమ్మ కేవలం మహిళల పండుగ కాదు, ఇది ప్రకృతిని గౌరవించే తెలుగు తల్లుల సంకల్పం. రకరకాల పుష్పాలతో తయారైన ఈ పండుగ మనకు జీవ వైవిధ్యం పరిరక్షణ ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. పూలను పూజించడం అంటే ప్రకృతిని దైవంగా కొలవడం.

కాబట్టి బతుకమ్మ పండుగను జరుపుకోవడం కేవలం ఆనందం కోసం కాదు, ప్రకృతిని పూజించే తెలుగు తల్లుల జీవ తత్వంని మళ్ళీ గుర్తు చేసుకోవడమే.

# అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు సుభిక్షం**
**సంస్కృతి - సంప్రదాయం ఐక్యతలు నిలబెట్టి బతుకమ్మ**
**సద్దుల బతుకమ్మ మహోత్సవం**





నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ (సెప్టెంబర్ 29) :ప్రకృతిని పూజించే సాంస్కృతిక మహోత్సవం బతుకమ్మకునాగులమ్మ పుట్ట ప్రాంగణంలో ఎంపీడీవో ఆఫీస్ కొమరం భీమ్ విగ్రహ ఆవరణలో సోమవారం నాడు జరిగిన సద్దుల బతుకమ్మ పూజలు అంబరాన్నంటిన సందడిని సాక్షిగా చేశాయి.

తెలుగు ఆడబిడ్డల ఆరాధనతో బతుకమ్మ పూలతో పులకరించింది. తంగేడు, గన్నేరు, గులాబీ, చామంతి తదితర పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ అమ్మలక్కలు పవిత్ర జలాలతో పూజలు చేసి, సాక్షాత్తు గౌరీదేవిని ఆరాధించారు. కుటుంబాల సుఖశాంతులు, సమాజం క్షేమం కోసం భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు.

పూజల అనంతరం ఆటలు, కోలాటాలు, జాజులతో వేదిక ఉత్సాహంగా మారింది. భక్తి, ఆనందం, ఐక్యతలతో కలసికట్టుగా జరుపుకున్న ఈ వేడుకలో ప్రతి ఒక్కరి హృదయం ఆనందంతో మిన్నంటింది.

ఈ సందర్భంగా వెంకటాపురం మండలపెద్దలు అన్నారు

"ప్రకృతిని కాపాడుతూ, గౌరీమాతను ఆరాధించే బతుకమ్మ పండుగ తెలుగు సంస్కృతి గర్వకారణం. ఈ పండుగ మనకు ప్రకృతి పట్ల గౌరవం నేర్పుతుంది. పూలను పూజించేంత ప్రేమను పర్యావరణానికి కూడా చూపాలి" అని.

అమ్మలక్కలు బతుకమ్మకు వీడ్కోలు పలుకుతూ భక్తితో ప్రార్థించారు

"అచ్చే ఏడాది వరకు మాకు చల్లగా చూడమా గౌరీమాత కుటుంబాలపై నీ దీవెనల వర్షం కురిపించు" అని పూజించారు.

సమాజానికి బతుకమ్మ సందేశం

బతుకమ్మ కేవలం మహిళల పండుగ కాదు, ఇది ప్రకృతిని గౌరవించే తెలుగు తల్లుల సంకల్పం. రకరకాల పుష్పాలతో తయారైన ఈ పండుగ మనకు జీవ వైవిధ్యం పరిరక్షణ ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. పూలను పూజించడం అంటే ప్రకృతిని దైవంగా కొలవడం.

కాబట్టి బతుకమ్మ పండుగను జరుపుకోవడం కేవలం ఆనందం కోసం కాదు, ప్రకృతిని పూజించే తెలుగు తల్లుల జీవ తత్వంని మళ్ళీ గుర్తు చేసుకోవడమే.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి కలెక్టర్



పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 29 పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం సమీకృత కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, గర్భిణీ స్త్రీలు ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని సూచించారు. ఏఎన్ సి రిజిస్ట్రేషన్, టీకాలు 100శాతం జరిగేలా చూడాలని, ఆర్ బిఎస్ కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని, పాఠశాలల్లో పిల్లల ఆరోగ్య స్థితిని తరచూ తనిఖీ చేసి, అవసరమైన వారికి వైద్యం అందించాలని ఆదేశించారు.